

# సంతానోద్ధారకుడు

రావూరి భరద్వాజ

అతివృష్టిని, అనావృష్టినికూడా చలమయ్య తన జీవితకాలంలోనే అనుభవించాడు. పెళ్ళయిన, మూడు నాలుగేళ్ళ దాకా అయినను సంతానం కలుగలేదు. కలుగకపోవడంతో, చలమయ్య విచారించవలసినదేమీ లేదుగానీ, అంతకన్నా ఆయన తల్లి ఎక్కువ విచారించారు. మనవల సంతా నాన్ని చూడాలని ఆమె ప్రాణం తల్లడిల్లిపోయింది. నాలుగేళ్ళపాటు కోడలు ఉదయంపూట వాంతులు చేసుకొంటుం దేమోనని ఆవిడ ఎదురుచూసింది. బియ్యం పోగుచేస్తూ దాగుచేస్తూ షష్టి వెడుతు నోట వేసుకొంటుందేమోనని ఆశపడింది. ఇదేమీ జరగలేదు. ఆవిడ నాలుగేళ్ళు గడిచినా కొడుకు ఇంకో పెళ్ళి చేసుకొంటేనన్న వంశం నిలబడుతుం దేమోనని అన్నమాట నిజమే .... చల మయ్య దాని కొప్పుకోలేదు. పరవమ్మ ఏమాటా అనకుండా గుడ్లనీళ్ళు గుడ్ల కుక్కుకొంటూ వెళ్ళిపోయేది.

సువలమ్మ జారిపోయిన ఏడాది రోజు

గానే వరదమ్మ సిగ్గుపడిపోయింది. చలమయ్యకు, సంతోషమూ విచారమూ కూడా ఒక్కసారే కలిగాయి. ఈ గొడవేదో! తన తల్లి బతికుండగానే జరిగున్నట్లయితే, ఆవిడంత గుండెదిగులుతో మరణించకపోను. కనీసం ఇప్పటికయినా, భగవంతుడు ఈపాటి కరుణించినందుకు, చలమయ్య సంతోషించాడు.

నోరువిప్పి అనలేదన్నమాటేగానీ, ఈ నాలుగేళ్ళపాటూ వరదమ్మ నరకయాతన అనుభవించింది. తన ఈడు వాళ్ళు పిల్లాజెల్లాతో కళకళ్లాడుతుండే. తను ఎందుకిలా ఉండిపోవలసి వచ్చింది. తన కారణంగా, ఆ వంశం అంతటితో అంతరించిపోతుందేమోనని కూడా వరదమ్మ భయపడింది. కానీ ఆయన మరో పెళ్ళి చేసుకొంటేనన్నా బాగుండునేమోననీ, చాలాసార్లు అనుకొన్నది. కానీ ఇదేమి జరగలేదు

అందరూ అనుకొన్నట్టు వరదమ్మకు మగపిల్లవాడు కలగలేదు ఆడపిల్ల పుట్టింది. తను ఆడదయి ఉండికూడా, తనకు ఆడపిల్ల పుట్టినందుకు వరదమ్మ ఏమాత్రమూ కించపడక పోలేదు. చలమయ్య ధోరణి మరోలాగా ఉన్నది.

"మగపిల్లవాడు ఉద్ధరించేదేమిటి? ఆడపిల్ల ఉద్ధరించేదేమిటి? అందరూ నాకొకటే! అదీగాక ... అందరూ మగపిల్లల్నే కంటే, ఈ తరంతో సృష్టికార్యం ఆగిపోదామరి" అన్నాడాయన, అలా అనకుండా ఉండేందుకే తను ఆ పిల్లను కన్నవారిలాగా పోషిస్తూ. ఏ మాట కామాటే చెప్పుకోవాలి; తొలిచూపు దానికి తల్లిపేరు పెట్టుకొంటాననీ, చలమయ్యన్నప్పుడు వరదమ్మ కాదనలేదు. దిక్కుమాలిన పేరు ఎవరికుంటేనేంగాక, నిజ తననిద్దే! ఈ కాపురం మరో నాలుగేళ్ళకిందట జరిగినట్లయితే తన పాతరంపకోతకుకూడా నడవలసి వచ్చేది కాదు. కానీ, భగవంతుడు ఒకలాగా తలిస్తే మరోలాగ యెలా అవుతుంది గనక?

మనుమతికి రెండేళ్ళు వెళ్ళాయనగా వరదమ్మ మళ్ళా వాంతులు చేసుకోసాగింది. చలమయ్య ఎవ్వరికీ చెప్పకుండా, సిద్ధాంతిగారిని ప్రశ్న అడిగొచ్చాడు. పది రూపాయలూ, డజను కూరగాయలు అందుకొని, "వంశోద్ధారకుడు పుడతాడు పొమ్మన్నారు సిద్ధాంతిగారు. చలమయ్య గుండెల్లో పాలకుండలు పగిలి పోయినట్లయింది.

దురదృష్టవశాత్తూ సిద్ధాంతిగారిమాట నిజంకాలేదు. వరదమ్మకు ఈసారీ ఆడపిల్లే పుట్టింది మూడో కాన్పులో గానీ, చలమయ్యకు మగపిల్లవాడు కలగలేదు. ఆ రోజున ఊరంతటికీ ఆయన భోజనాలు పెట్టాడు. మందిలో కూచుని తినని వాళ్ళ ఇళ్ళకు, స్వయంగా పాకాలు పంపించాడు.

పువ్వుల్లోపెట్టి పెంచవలసిన సామెత తను అక్షరాలా నిజంచేశాడు చలమయ్య. అసలే లేక కలిగిన సంతానం. దానికితోడు ఇద్దరు ఆడపిల్లల తరవాత పుట్టిన మగపిల్లవాడు గనక వెంకటేశ్వర్లు పెంపకం మహా అపురూపంగా జరిగిపోయింది. వాడికన్నా పెద్దవాళ్ళయినా, వారమలా లేవటగానే అడిగించేది చలమయ్యకు ఇవ్వాళ గాకపోతే రేపో యెల్లుండో ఆ ఇద్దరూ, ఈ ఇల్లొదిలి, వెళ్ళిపోయేవాళ్ళే .... ఈ గడపనే ఉండి ఇక్కడే పెరిగి, తనకిన్ని తులసి నీళ్ళు ఒలిచేవాడు వెంకటేశ్వర్లొక్కడే'!

అందరు పిల్లల్ని పంపినట్టు చలమయ్య తన కొడుకును వీధిబళ్ళోకి పంపలేదు. ఆ పంతుల్నే ఇంటికి పిలిపించి చదువు చెప్పించాడు. అవసరమయితే మరోరూపాయి డబ్బులు పారేసానన్నాడు. కుర్రవాణ్ని కసరటానికీ, గదమాయించటానికీ వీల్లేదన్నాడు. అసలు ఇవన్నీ ఉంటాయి గనకనే, తను కొడుకును, వీధిబళ్ళోకి పంపటం మానేశానన్నారు, ఆడపిల్లల్నిమాత్రం, మామూలుగా అంజయ్య పంతులుగారి బళ్ళోకే పంపుతున్నారు.

చిరంజీవి వెంకటేశ్వర్లుగారి అక్ష

పెద్ద అధికారివస్తూ అన్ని వసతులతోవున్న లాడ్జి చూడమని ముందు కాబురువచ్చినది. విశాలమైన గది, మంచి భోజనం వగైరా, వగైరా.

సరే చూచారు, వారుదిగారు;

అధికారి : ఇదేమిటి, యీ అమ్మాయి యెవరు? బల్లపై యీ సీసా నేమిటి?

నేను : 'వగైరా, వగైరా' అండి.

రాలు ఓ పట్టాన రాలేదు వాడు తిన్నగా కూచునేవాడుకాదు. కూచున్నా కాస్సేపయినా అ ఆ ఇ ఈ లు దిద్దేవాడు కాదు. 'అదేమి' అని కోప్పడలేదు, కళ్ళెర్ర చేయడానికీ లేదు. గీత మీద బలవంతపెట్టి పక్కకు తొలగకుండా దిద్దమని ఒకసారి పంతులు కాస్సంత గొంతు పెంచి అన్నాడు. వెంకటేశ్వర్లు బలపాన్ని విరిచి పారేసి, పలకను కాళ్ళతో మట్టగించి, గావుకేకలు పెడుతూ లోపలికి పారిపోయాడు. ఆ రోజున వరదమ్మకూడా కాస్త నోరుజేసుకొన్నది.

దిక్కుమాలిన తెలుగక్షరాలు అన్నీ లేకపోతే నేమన్నదావిడ. అన్నివంకరా మెలికలూ లేకుండా, అలా చూడంగానే గుర్తుపట్టేలాగా ఉంటే ఎంతో బాగుండుననీ అన్నది. ఇంతకన్నా తక్కువ అక్షరాలుండి సులభంగావచ్చే చదువేమున్నా ఉంటే అదే వాడికిప్పున్నది. అప్పటికి మేష్టరుగారేమీ అనలేదు, మళ్లా ఆ కొంప చాయలకు రాలేదు.

వెంకటేశ్వర్లు ఈడువాళ్ళు మెట్రిక్ చదువుతున్న సమయాన, అతగాడు ఫస్టుఫారంలో వున్నాడు. ఉన్నాడంటే వాడి ప్రతిభవల్ల ఉండడంకాదు. ఐదేసిమాట్లు ఎదిగినవాణ్ని అయిదో తరగతిలో వే,

వాళ్ళో తరగతిలోనో, కూరోవిటిదానికి తీరత్రే పిసుక్తారు ఇదేమీ కాదని. తను ట్యుటోరియల్ కాలేజీలో చేరి, చదువు కానీ, చలమయ్యగారి ఆరోప్రాణం అన్నది. ఆయన మరో ఆలోచన లేకుండా దాని కొప్పుకొన్నారు. ఉన్న ఊళ్ళో ఆరోప్రాణం చెప్పిన బావకు కాలేజీలేదు. అందుకు గుంటూరు పంపించారు. అక్కడ మంచిగది — పది రూపాయలు ఖర్చేనేం గాక — మాట్లాడాడు చలమయ్య. ఉదయం పొయ్యింకాలం గది ఊడవటానికి. రెండు పూటలా క్యారియర్ తెచ్చిపెట్టడానికి, పని కుర్రాణ్ని కూడా కుదిర్చి మరీ వచ్చారు. డబ్బుకు ఇబ్బంది పడొద్దని వాళ్ళ పీళ్ళ పైసా కూడా అప్పులు అడగొద్దని. ఉత్తరం రాసే వెసలుబాటు కూడా లేనప్పుడు, సరాసరివచ్చి, కావలసిందేదో పట్టుకెళ్ళమనీ, చలమయ్య తన ఆరో ప్రాణానికి పదేపదే చెప్పారు. గది విడిచి మూల తిరుగుడు తిరిగేటప్పుడు. చలమయ్య గుండెలు గతుక్కులాడాయి. మూలమీద పంతెన పక్క నిలబడి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడాయన పాపం!

ఇంటికి తిరిగొచ్చాక, ఆయన ఆడపిల్లలిద్దరి చదువూ మానిపించేశారు అనటం ఆడవాళ్ళ చదువు కిందపెట్టిన ఖర్చంతా వృధాయేనన్న నమ్మకం, ఆయనకు మొదట్నించీ ఉన్నది. కోనీ అదే కారణం కాదనుకొన్నా — ఒక చెంపకుర్రాడు పట్నంలో చదువుతున్నాడు; వాడికి అటూ ఇటూగా నెలకు వందరూపాయలదాకా అవుతున్నాయి. దానికితోడు ఈ పిల్లలిద్దరూ జీతాలు, పుస్తకాలు, కలాలని కాగితాలు, ఎంతఖర్చు? ఎంత దండగ?

మరో సంగతేమిటంటే, ఆడపిల్లలు చదువుతున్న కొద్దీ అంతకన్నా పై చదువులు చదివిన వాళ్ళను మొగుళ్ళుగా కోరుకుంటారు. పై చదువులు చదివిన అబ్బాయిలు చాలా ఖరీదు. కట్నాలకు రారు. అయినప్పుడు ఆడాళ్ళ చదువులకింత కొలెకంత ఖర్చుపెట్టడమూ, అంతకు పదిరెట్లూ పదిహేను రెట్లూ కట్నాలివ్వకోవడమూ తెలివి తక్కువగాదా మరి?

వెంకటేశ్వర్లు మూడు నాలుగేళ్ళ పాటు బస్తీలో ఉన్నాడు. ఊళ్లోగా చలమయ్య ఆరువేల రూపాయలందాకా అప్పు చేశాడు. వెంకటేశ్వర్లుకు చదువేమాత్రం వచ్చిందో తెలియదుగానీ వాడికి ఇతర లక్షణాలు చాలా అబ్బాయి. ఉదయం లేస్తూనే ముఖమన్నా కడుక్కోకుండా కాఫీ తాగేవాడు, బ్రష్‌తోగాని పళ్ళు తోమేవాడుకాడు. గుడ్డనలిగినా, బూట్లకు రవంత మట్టపడినా, గిలగిల్లాడిపోయేవాడు. సినిమాలు చూడందే నిద్రరాదనేవాడు. అంతమాత్రంగా అసులుసులుగా గుడ్డలుంటే ఆడబొమ్మలున్న పత్రికలు పుస్తకాలు చదివేవాడు. పెట్టె అర్ధరూపాయకు తక్కువగాని సిగరెట్లు రోజుకు నాలుగైదు పెట్టెలు ఊదేసేవాడు.

"ఇదేమిట్రా" అని చలమయ్య అడగలేదు. అడగడానికి ఆయనగారు అక్షరాలా భయపడిపోయారు.

ఎవరోవచ్చి 'నీ కొడుకు మూడు ముక్కలాడుతున్నాడయ్యా' అన్నాడు చలమయ్యతో. ఆయన ఓ నిమిషంపాటు కొయ్యబారిపోయాడు.

అన్నం దగ్గర కూచున్నప్పుడు ఈ సంగతి ఎత్తుదామనుకొన్నాడు. చలమయ్య, భార్యవేపు చూశాడు. కొడుకు చూడకుండా, అడగొద్దన్నట్లుగా వరవమ్మ సైగచేసింది చలమయ్య మళ్ళా కిక్కురుమనలేదు.

ఆయన మనసులో ఏమున్నదో ఎవరికీ తెలీదు. ఆ ఏడే ఇద్దరు కూతుళ్ళకూ పెళ్ళిళ్ళు చేశాడు. నిజానికి రెండు సంబంధాలూ మంచివే: వాళ్ళు కొత్త బెట్టు చేసినట్లయితే కట్నాలుకూడా బాగా వచ్చేవే: కానీ కట్నం డబ్బుకోసమని, అంగారబొమ్మలాంటి అమ్మాయిల్ని వదులుకోడానికి అవతలవాళ్ళు సిద్ధంగా లేరు. చలమయ్య రొప్పి కాస్తా నేతిలో పడ్డది.

పెళ్ళికి పదిరోజుల ముందుగా రమ్మని రాశాడు చలమయ్య. 'ఆయన గారి ఆరోప్రాణం సరిగ్గా పెళ్ళిరోజుక్కాని దిగలేదు. వస్తూనే నానా అల్లరీ చేశాడు. ఈ పందిళ్ళూ, మేళాలూ మంత్రాలూ అంతా నాన్సెన్స్ అన్నాడు. అంటే ఏమిటో చలమయ్యకు చచ్చినా తెలీదు.

పెళ్ళికొడుకు లిద్దరూ తరలి వచ్చారు. వాళ్ళకి ఇహజీవితం మీద విసుగొచ్చి కాశీకి ప్రయాణమయితే, వెంకటేశ్వర్లొచ్చి, తన తోబుట్టువు నిచ్చి పెళ్ళి చేస్తాననీ, ఈ ప్రయాణం మానుకోమనీ అడగాలి. వెంకటేశ్వర్లకోసం ఇల్లంతా గాలించారు. వాడు మూలగదిలో మూల మూలన ఉన్నాడు. ఎదురుగా రెండు సీసాలు. గ్లాసులు కనిపించాయి. గదంతా వెగటు వాసనతో గుప్పుమంటున్నది. చలమయ్య తన ఆరోప్రాణంకేసి చూశాడు. వాడికి వొంటిమీద స్పృహ లేదు. గబాలున తలుపులువేసి చక్కా ఇవతలకొచ్చాడు.

పందిట్లోంచి ఝుమ్మని మేళాలు వినిపిస్తున్నాయి.

ఆయన తియ్యాలబల్ల దగ్గర కూలబడి బావురుమని ఏడ్చాడు. వరవమ్మ దగ్గరకొచ్చి, "కుర్రవెధవ పోనియ్యవయ్యా!" అని నచ్చజెప్పబోయింది. తన వంశోద్ధారకుణ్ణి గురించివిచారించడం లేదనీ ఆడపిల్లలకుఅన్యాయంచేసినందుకే కుళ్ళిపోతున్నాననీ చలమయ్య అనలేదు.

కుందనపుబొమ్మల్లా, ఓ పక్కగా నిలబడిన ఇద్దరు కూతుళ్ళకేసి చూస్తూ, ఆయన పెళ్ళి పందిట్లోకి వెళ్ళిపోయాడు.

★